క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన కొత్తపేట సీఐ కొండలరావు



చిట్టినగర్(విజయవాడ పశ్చిమ):కొత్తపేట పోలీ స్టేషన్ సీఐగా ఎస్. చిన్న కొండలరావు గురు వారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్‌లో ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలను పరిచయం చేసు కున్నారు. అనంతరం స్టేషన్‌లోకి కీలక అంశాల గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు శాం తి భద్రతలను కాపాడేందుకు తన వంతు కృ షి చేస్తానని పేర్కొన్నారు. అంతకు ముందు చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని, శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు.

నేటితో ముగియనున్న ప్లాస్మా ఎగ్జిబిషన్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):ఇం డియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాస్మా రీసెర్చ్ (అణుశక్తి విభాగం), పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం సంయు క్తంగా సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగుతున్న ప్లాస్మా ఎగ్జిబిషన్ శుక్రవారంతో ముగుస్తుంది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాస్మా రీసెర్చ్ నుంచి 24 ప్రాజెక్టు నమూనాలను ఈ ప్రద ర్శనలో ఉంచారు. ఈ నెల 5 తేదీ సోమవారం ప్రారంభమైన ఈ ప్రదర్శనలోని ప్రాజెక్టు నమూనాలను వివిధ జిల్లాల నుంచి విద్యా ర్థులు అధిక సంఖ్యలో విచ్చేసి పరిశీలించారు. ప్లాస్మా అంటే ఏమిటి, ప్లాస్మా వల్ల జరిగే ప్రయోజనాల గురించి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాస్మా రీసెర్చ్‌కు చెందిన నిపుణులు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):దుర్గా మల్లే శ్వర స్వామి వార్ల దేవస్థానంలో అభివృద్ధి పనులు దసరా నాటికి కొలిక్కి రావాలంటే తగి నంత సిబ్బందిని నియమించాలని ఈవో కెఎ స్.రామారావు ఆదేశించారు. దుర్గగుడి మహా మండపం ఎదుట నిర్మాణంలో ఉన్న అన్నదాన భవనం, ప్రసాదాల పోటు పనులను గురు వారం ఈవో పరిశీలించారు. మహా మండపం ఎదుట ప్రసాదాల పోటు భవనం పనులు పిల్లర్ల స్థాయికి వచ్చాయని, దసరా నాటికి ఓ రూపానికి వస్తాయని ఇంజినీరింగ్ సిబ్బంది పేర్కొన్నారు. నిర్మాణ పనులకు ఎంత మంది కూలీలు వస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీల సంఖ్య మూడింతలు కావాలని, ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈవో వెంట దుర్గగుడి ఈఈ లిం గం రమాదేవి, డీఈలు, ఏఈలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మకు కానుకగా వెండి ప్లేట్



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):ఇంద్రకీలా ద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు విజయవాడకు చెందిన భక్తులు గురువారం వెండి ప్లేట్‌ను కానుకగా సమర్పించారు. విజయవాడ మారు తీనగర్‌కు చెందిన డి. సుదర్శన్ కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలా ద్రికి విచ్చేసింది. ఆలయ అధికారులను కలిసి సుమారు 995 గ్రాముల వెండితో తయారు చేయించిన ప్లేట్‌ను అందచేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వ చనం అనంతరం ఆలయ ఎఈవో వెంకటరెడ్డి దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందచేశారు.

కుటుంబసభ్యులకు యువకుడి అప్పగింత

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): పొట్ట కూటి కోసం తన స్నేహితులతో కలిసి నగరా నికి వచ్చి బ్లేడ్ బ్యాచ్ చేతిలోపడి నగదు, డబ్బు కోల్పోయి రోడ్డున పడ్డ జార్ఖండ్‌లోని హటి యాకు చెందిన యువకుడు సందీప్‌ను గురువారం కుటుంబ సభ్యులకు అప్పగిం చారు. భార్య, తల్లిదండ్రులను పోషించేందుకు సొంతూళ్లో పనులు దొరక్కపోవడంతో స్నేహి తులతో కలిసి రెండు వారాల కిందట సందీప్ విజయవాడ వచ్చాడు. గంజాయి బ్యాచ్ దాడి చేసి సందీప్ వద్ద ఉన్న ఫోను, డబ్బులు లాక్కో వడంతో రోడ్డునపడ్డాడు. సింగ్‌నగర్ ఫ్లైఓవర్ ప్లైవులలో డ్డులో ఉన్న సందీప్‌ను గమనించి స్థానిక నాయకుడు దాసరి కనకారావు కడుపునిండా భోజనం పెట్టించి, వైద్య సాయం అందిం చారు. బాధితుడి కుటుంబ సభ్యులకు ఫోను చేసి సమాచారం తెలిపారు. గురువారం సాయంత్రం సందీప్ కుటుంబసభ్యులు సిం గ్‌నగర్ చేరుకున్నారు. సందీప్‌ను ఆదరించి తమకు అప్పగించడంపై కనకారావుతో పాటు స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.లక్షల్లో వ్యయం.. లక్ష్యం శూన్యం

- నిరుపయోగంగా వైఎస్సార్ కాలనీ మోడరన్ చేపల మార్కెట్
- రూ.53 లక్షలు ప్రజాధనం వృథాపై కాలనీవాసుల ఆగ్రహం



కాలనీలో నిరుపయోగంగా ఉన్న చేపల మార్కెట్



ఉమా ప్రారంభించిన శిలాఫలకం (ఫైల్)

భవానీపురం(విజయవాడపశ్చిమ): లక్షలాది రూపా యల ప్రజాధనం ఖర్చు చేస్తున్నా ఆశించిన లక్ష్యాలు మాత్రం చేరుకోకపోవడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. 'వట్టి మాటలు కట్టిపెట్టవోయ్..గట్టి మేల్ తలపెట్టవోయ్' అన్న మహాకవి గురజాడ వారి దేశభక్తి గేయం అందరికీ సుపరిచితమే. బహుశా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు వంటి వ్యక్తుల గురించే ఆ నాడు గురజాడ రాసి ఉంటారు. ఉమా ఏ పని తలపెట్టినా లేదా ప్రారంభించినా అది మాటలకే పరిమితం తప్ప ప్రజలకు మేలు కలిగించేది ఒక్కటి లేదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. విజయవాడ నగర శివారు ప్రాంతంలోని జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో ఉమా ప్రారంభించిన మోడరన్ చేపల మార్కెట్ అం దుకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుంది. ఎస్‌ఎఫ్‌డీబీ నిధులు రూ.53 లక్షల వ్యయంతో నిర్మించి 2017 డిసెంబర్ 24న ఆయన రిబ్బన్ కట్ చేసి వెళ్లిన నాటి నుంచి నేటి వరకు క్లోజింగే. ఒక్క రోజు కూడా వినియోగించింది లేదని, ఎందుకు నిర్మించారో.. ఎందుకు మూసేశారో అర్థం కావడం లేదని కాల నీవాసులు జుట్టు పీక్కుంటున్నారు. రాజుల సొమ్ము రాళ్ల పాలయినట్లు రూ.53 లక్షలు ప్రజా ధనాన్ని వృ థా చేయటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. వైఎస్సార్ కాలనీలో మంచినీటి కొరత తీరుస్తానని 2019 ఎన్నికలకు ముందు దేవినేని ఉమ మంచినీటి రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థా పన చేసి వదిలేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన మాటల మనిషేగానీ చేతలు నిల్ అంటూ ఎద్దేవా చేస్తున్నారు.

నిరుపయోగంగా మోడరన్ చేపల మార్కెట్...

జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో సుమారు 35వేలకుపైగా జనాభా ఉన్నారు. వారందరూ చేపలు కొనుక్కునేందుకు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా కాలనీలోనే ఏర్పాటు చేయాల నుకోవడం హర్షణీయమే. ఈ క్రమంలోనే ఏడేళ్ల క్రితం కాలనీలో ఉమా ప్రారంభించిన మోడరన్ చేపల మార్కెట్‌లో చేపలు విక్రయించేందుకు ఒక భవనం, దాని వెనుక చేపలు శుభ్రం చేసేందుకు మరొక భవనం నిర్మించారు. అయితే అది ఈ రోజు వరకు నిరుపయోగంగా పడి ఉండటాన్ని ప్రజలు జర్జించుకోలేక పోతున్నారు. ఏ ప్రయోజనాన్ని ఆశించి మార్కెట్ నిర్మించారో అది నెరవేరనప్పుడు ఉండీ ఉపయోగమేమిటని స్థానికులు ప్రశ్నిస్తు న్నారు. చేపలు విక్రయించుకునేందుకు నిర్మించిన భవనం ముందు డస్ట్ బిన్లు, భవన నిర్మాణ సామగ్రి పెట్టుకుంటున్నారు. వెనుక ఉన్న మరో భవనం కూడా ఏడేళ్ల నుంచి నిరుపయోగంగా ఉండటంతో దాని పక్కనే ఒక ఆలయాన్ని నిర్మించుకున్నారు. అక్కడ నిత్యం పూజలు జరుగుతుంటాయి.

స్కౌట్స్ అండ్ గైడ్స్ అసిస్టెంట్ కమిషనర్‌గా వేగి త్రినాథ్



గాంధీనగర్(విజ యవాడసెంట్రల్): హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన అసిస్టెంట్ కమిషనర్ వేగి త్రినాథ్ నియమితులయ్యారు. గాంధీనగర్‌లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో గురువారం వేగి త్రినాథ్‌కు చీఫ్ కమిషనర్ రామగంగాధర్, హెడ్ క్వార్టర్ కమిషనర్ మానికొండ శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నియమ నిబంధనల ప్రకారం నడుచుకుంటాన న్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉండేలా కృషి చేస్తానన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, స్నేహ భావం, నైతిక విలు వలు పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు.

రేపు ఆధ్యాత్మిక సంగీత కచేరి

విజయవాడ కల్చరల్: జ్ఞానదా కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేదీ గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో ఎనిమిది గం టలపాటు ఆధ్యాత్మిక సంగీత కచేరి నిర్వహిస్తునట్లు నిర్వాహకులు హిమబిందు, పరచూరి విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ 9 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సంగీత విద్వాంసులు, కళాకా రులు పాల్గొంటారన్నారు.

పాతబస్తీలో శ్రావణ సందడి



కిటకిటలాడుతున్న పూలమార్కెట్



పూలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

- కిటకిటలాడిన పూల మార్కెట్
- కొండెక్కిన ధరలు
- తొలి శ్రావణ శుక్రవారంతో కళకళలాడుతున్న మార్కెట్లు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):పాతబస్తీలో గురు వారం శ్రావణ సందడి నెలకొంది. శ్రావణ మాసం ప్రారంభమైన తరువాత తొలి శుక్రవారం వస్తుండ టంతో గురువారం పాతబస్తీలోని అన్ని మార్కెట్లు కిటకిటలాడాయి. ప్రధానంగా హోల్‌సేల్ పూల మార్కెట్ ఉదయం నుంచి కిటకిటలాడుతూ కనిపిం చింది. పూల ధరలు ఒక్కసారిగా కొండెక్కి కూర్చు న్నాయి. మల్లెపువ్వులు, కనకంబరాలు కిలో వెయ్యి రూపాయలు పలుకుతున్నాయి. అదేవిధంగా బం తి, చామంతి, గులాబీ, లిల్లీ వంటి పువ్వుల ధరలు కిలో రూ.250 నుంచి ఐదు వందల వరకూ ఉన్నాయి. మరోవైపు పాతబస్తీలోని శివాలయం వీధి, కాళేశ్వరరావు మార్కెట్, వస్త్రలత, మెయిన్ బజార్ తదితర ప్రాంతాలన్నీ కళకళలాడుతూ కని పించాయి. పూజా సామగ్రితో పాటుగా ఇతర వస్త్రా సముదాయాలు కిటకిటలాడుతూ దర్శనమి చ్చాయి. అదేవిధంగా కాళేశ్వరరావు మార్కెట్ సెం టర్‌లోని పండ్ల మార్కెట్లు సైతం సందడిగా దర్శన మిచ్చాయి.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు



విద్యార్థినులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి

భవానీపురం(విజయవాడపశ్చిమ):విద్యాధరపురం 45వ డివిజన్ పరిధిలోని కబేళా వద్దగల ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఉర్దూ) విద్యార్థులకు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వై.సుజనా చౌదరి గురువారం ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను అందచే శారు. ఈ సందర్భంగా ఆయన డీవిఇఓ సీఎస్ఎ స్ఎన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ హఫీజ్ షేక్ అహ్మద్, అధ్యాపకులతో మాట్లాడి కళాశాల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 200 మంది విద్యార్థులు చదువుకుంటున్న కళాశాలలో అదనపు తరగతి గదులు నిర్మించి ల్యాబ్ సౌకర్యం, ఫర్నీచర్ ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం కళాశాలను పరిశీలించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ తరగతి గదుల నిర్మాణం, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తర గతుల ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే సాధ్యాసాధ్యాలను పరిశీలించి నెల రోజులలోపు మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల చేరికను పెంచేందుకు కృషి చేస్తున్నామని పేర్కొ న్నారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా సీఎం చంద్రబాబు విద్యార్థుల ఉన్నతికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమం లో కూటమి నాయకులు షేక్ బాజీ, అడ్డూరి శ్రీరామ్, ఎమ్ఎస్ బేగ్, బీ గోవింద లక్ష్మి, తిరుపతి అనూష, అబ్దుల్ ఖాదర్, తిరుపతి సురేష్ తది తరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆంధ్ర నాట్యం



ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో విజయవాడకు చెందిన నటరాజ రామకృష్ణ ఆర్ట్స్ అకాడమీకి చెందిన చిన్నారులు ప్రదర్శించిన ఆంధ్రనాట్యం భక్తులను ఆకట్టుకుంది. కళావేదికపై గురువారం సాయంత్రం చిన్నారులు ఆంధ్ర నాట్యాన్ని ప్రదర్శించారు. భక్తులు నాట్యాన్ని వీక్షించి ముగ్ధులయ్యారు. పలు కీర్తన లకు చక్కటి హావభావాలతో నాట్యాన్ని ప్రదర్శించారు. అనంతరం శిష్య బృందానికి ఆలయ మర్యాద లతో అమ్మవారి దర్శనం కల్పించగా, అధికారులు ప్రసాదాలను అందించారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడపశ్చిమ)

యువతి అదృశ్యంపై కేసు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సర్టిఫికెట్ల కోసం కాలేజీకి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన భవానీపురం పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బ్యాంక్ సెం టర్‌కు చెందిన యువతి ఓ కళాశాలలో ఎంఏ చదువుతోంది. 7వ తేదీ స్నేహితురాలితో కలిసి కాలేజీకని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చింది. దీనిపై యువతి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఓ యువకుడితో ఫోన్‌లో మాట్లాడుతుంటే మందలించానని తెలిపిం ది. యువతి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేశారు.

బ్యారేజీ ఫుట్‌పాత్‌కు మరమ్మతులు





ప్రకాశం బ్యారేజీ ఫుట్‌పాత్ మరమ్మతులు గురువారం చేపట్టారు. ఎప్పటి నుంచో ఫుట్‌పాత్ అధ్వానంగా ఉంది. పాదచారులు నడవాలన్నా ఇబ్బందిగా మారింది. బ్యారేజీ రెయిలింగ్ సైతం ఒక వైపు వంగిపోయి అత్యంత ప్రమాదకరంగా తయారైంది. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించడంతో పాటు సందర్శకులు సైతం వస్తుంటారు. ప్రమాదాలు సంభవించక ముందే అధికారులు అప్రమత్తమై పనులు చేపట్టారు. అదీగాక బుధవారం సీఎం చంద్రబాబు సైతం బ్యారేజీపై నిలబడి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. –సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలి



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):విద్యార్థులు స్టార్టప్ లపై దృష్టి సారించి ఆ దిశగా అడుగులు వేయాలని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాల కంప్యూ టర్ సైన్స్ విద్యార్థులు హైదరాబాద్‌లోని టీ-హబ్ పారిశ్రామిక సందర్శనకు వెళ్లారు. ఈ సందర్భంగా టూర్‌కు వెళ్తున్న విద్యార్థులనుద్దేశించి అమర్ సు. ధీర్ మాట్లాడారు. డేటా సైన్స్ రంగంలో విప్లవాత్మ కమైన అనేక మార్పులు చోటు చేసుకుంటు న్నాయని చెప్పారు. అనేక నూతన ఆవిష్కరణలు ముందుకు వస్తున్నాయన్నారు. వాటిని విద్యార్థులు గమనించి అవగాహన చేసుకొని పట్టు సాధిం చాలని సూచించారు. నూతన రంగాలకు సంబం ధించిన సమాచారాన్ని సేకరించటంతో పాటుగా వాటిని స్టార్టప్‌లుగా మలచుకోవటంలో ఉన్న మెల కువలను పెంపొందించుకోవాలని కోరారు. స్టార్ట ప్‌లను ఏ విధంగా ప్రారంభించాలి, వాటిని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశాలను గమనించి పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి కె.రాఘవయ్య, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పతంజలిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణ కేంద్రం పరిశీలన

పటమట: వ్యర్థాల నిర్వహణ సక్రమంగా నిర్వహిం చాలని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. అజిత్ సింగ్‌నగర్‌లోని రీసైకిల్, రీయూస్, రెడ్యూస్ (ఆర్ ఆర్ఆర్) విజ్ఞాన కేంద్రం, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ (ఎక్సెల్ ప్లాంట్)ను గురువారం ఆయన సందర్శిం చారు. ఆర్ఆర్ఆర్ విజ్ఞాన కేంద్రంలోని వ్యర్థ పదా ర్థాల నిర్వహణ సెంటర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేష న్‌లో జరిగే వ్యర్థ పదార్థాల నిర్వహణ, వస్తువుల తయారీ పరిశీలించారు. ఎంఆర్ఎఫ్, కంపోస్ట్ ప్లాం ట్‌లు, కొబ్బరి బోండాల వ్యర్థాల నుంచి తయారు చేస్తున్న ఎరువు, పరుపుల తయారీకి వినియోగించే కొబ్బరి పీచులు, కన్‌స్ట్రక్షన్ అండ్ డెమోషన్ వ్యర్థాల నుంచి చేసే ప్లేయర్ బ్లాక్స్, పూల వ్యర్థాలతో చేసే అగరవత్తులు, ధూపాల పనులు పరిశీలించారు.

స్వయం కృషితో ఉన్నత శిఖరాలు



విజయవాడ కల్చరల్: గాయనీ గాయకులు స్వయం కృషితో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు కొప్ప రపు బలరామ కృష్ణ మూర్తి అన్నారు. బెజవాడ మ్యూజిక్ అకాడమీ గాంధీనగర్‌లోని హనుమంత రాయ గ్రంథాలయంలో సినీ సంగీత విభావరి గురువారం నిర్వహించారు. బలరామకృష్ణ మూర్తి మాట్లాడుతూ గాయనీ గాయకులు సీనియర్ గాయ కుల సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచిం చారు. బెజవాడ మ్యూజిక్ అకాడమీ వ్యవస్థా పకుడు జయరాజు సంస్థ లక్ష్యాలను వివరించారు. విజయలక్ష్మి, శ్యాంప్రసాద్, సుశీల్‌కుమార్ పాల్గొ న్నారు. ఉమా బలరాం, డేవిడ్‌రాజు, సయ్యద్ ఆలీ, భారతి, కృష్ణ సింధూ గీతాలు ఆలపించారు.

సందర్శకుల సందడి...



ఎగువ నుంచి ఉధృతంగా వస్తున్న వరద నీటి ప్రవాహంతో ప్రకాశం బ్యారేజీ జలకళ సంతరించుకుంది. భారీగా వచ్చిన వరద నీరు దిగువకు ప్రవహిస్తున్న తీరును చూసేందుకు పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తున్నారు. ఆనందంతో సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేస్తున్నారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ





దక్షిణామూర్తికి పంచామృత అభిషేకాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని దక్షిణామూర్తికి గురు వారం పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు మల్లేశ్వర శాస్త్రి పర్య వేక్షణలో దక్షిణామూర్తికి పంచామృత అభిషేకాలు, విశేష అలంకరణ, పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కెఎస్. రామరావు పాల్గొన్నారు. అనంతరం భక్తులను స్వామి వారి దర్శనానికి అనుమతించారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు.

దాడి ఘటనలో నిందితుడికి జైలు

విజయవాడస్పోర్ట్స్:ఓ వ్యక్తిపై దాడి చేసిన మార్కపూడి కల్యాణ్‌కు ఐదు నెలల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ విజయవాడ ఒకటో అడిషనల్ చీఫ్ జ్యూడీ షియల్ మేజిస్ట్రేట్ ఎం.ఎస్.కరిముల్లా గురు వారం తీర్పు చెప్పారు. నిందితుడు కల్యాణ్‌తో పాటు దాడి ఘటనలో పాల్గొన్న కాకర్లమూడి రాకేష్ తన తప్పు ఒప్పుకోవడంతో రూ. వెయ్యి జరిమానా విధించారు. 2020 లో కేసు నమోదైంది.

డాక్యుమెంట్ పోయినది

మట్టి సత్యనారాయణ S/o. అప్పారావు, అను నేను యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, భవానీపురం, హెచ్.బి. కాలనీ. HIG-131 లో నివసిస్తున్నాను. నాకు సంబంధించిన స్థిరాస్తి డాక్యుమెంట్‌ను ది. 02-08-2024 శుక్రవారం ఉ.10 గం.కు భవానీపురంలోని మా ఇంటి నుంచి స్వాతి థియేటర్ వద్ద గల జిరాక్స్ షాపునకు జిరాక్స్ కాపీల నిమిత్తం వెళ్తుండగా మార్గ మధ్యంలో డాక్యుమెంట్ (డాక్యుమెంట్ నెంబర్లు 259/2007) పోయినది, ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచగలరు.
మట్టి సత్యనారాయణ సెల్: 9558726675